ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం**

వివాహాది అవసరాలకు
బెనారస్, ధర్మవరం
చీరలు
మా వద్ద దొరుకును:
స్వదేశీ క్లాత్ స్టోర్స్
గాలిగూడా, హైదరాబాద్,5 ఫోన్: 42964

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

బంగారు కవరింగు వేయబడిన మా
శారదా (REGD) ఆభరణములు
శారదా గోల్డు కవరింగ్ వర్క్స్ (REGD)
చిలకలపూడి పాకు, మచిలీపట్నం (ఆంధ్ర)

సంపుటి 5 : సంచిక 222 ★ సికిందరాబాద్ 16-5-1965 ఆదివారం ★ 8 పేజీలు :10 పైసలు

ప్రపంచ శాంతికి దోహదకారి అయిన భారత-సోవియెట్ మైత్రి

అనుదినం దృఢతరం కావాలని కోసిగిన్ ఆకాంక్ష

ఇండియాకు శక్తివంచన లేకుండా సహాయం చేయగలమని హామి

మాస్కో మే 15 (పి టి ఐ.)

భారత ప్రజలతో తమ మైత్రికి సోవియెట్ ప్రజలు చాలా విలువనిస్తారని, దాన్ని ఉభయులకు ఉమ్మడిగా కలిగిన లాభంగా భావిస్తారని ప్రపంచ దేశాల మధ్య సహకారం, పరస్పర విశ్వాసం సాధించడానికి దాన్ని ఉభయ దేశాలు ఉమ్మడి కృషిగా భావిస్తారని సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ నేడు అన్నారు

సోవియెట్ పార్లమెంటు హౌజులో భారత ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సమావేశంలో మాట్లాడుతూ ఆయన "అందుచేత ఈ స్నేహాన్ని కాపాడుకొని అభివృద్ధి పరచుకుందాము" అని అన్నారు.

ఇండియాతో తన సంబంధాలు మరింత విస్తృతం కావడానికి, బహుముఖం కావడానికి, ఇతోధికంగా సుసంపన్నం కావడానికి రష్యా శక్తి వంచన లేకుండా కృషి చేయగలదని కోసిగిన్ అన్నారు.

"సోవియెట్ యూనియన్, భారత రిపబ్లిక్ ప్రజలమధ్య స్నేహం రోజు రోజుకీ వృద్ధిచెంది అభివృద్ధి అవుతూ ఉన్నదని నేను నమ్ముతున్నాను" అని కోసిగిన్ అన్నప్పుడు సభికులు మరీర్ధ కరతాళధ్వనులు చేశారు.

భారత రష్యా స్నేహం ఉభయ దేశాల ప్రయోజనాలకేగాక, సోషలిస్టు అభివృద్ధి రాజ్యాల ప్రజలమధ్య ఐక్యతా సాధనకు సామాజ్యవాదానికి, పలు రకాలుగా వ్యతిరేకంగా పోరాటం పాల్గొన్నన్న సమస్త ప్రజల ప్రయోజనాలకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

దక్షిణ ఆసియాలో పరిస్థితిని సడలించడానికి తద్వారా ప్రపంచ శాంతికి ఇది తోడ్పడుతుందని ఆయన అన్నారు

శాస్త్రి రాకవల్ల కొత్త అవకాశాలు

కోసిగిన్ ఇంకా ఇలా అన్నారు. స్వల్ప వ్యవధికాలదే అయినా ఈ దేశంలో మీ పర్యటన మన ఉభయ దేశాలమధ్య సంబంధాల అభివృద్ధికి మరింత అవకాశాలను కల్పిస్తున్నది. ఈ కొద్ది రోజులలో మనం జరిపిన చర్చల వల్ల కలిగిన పరస్పర అవగాహనను మేము ఉభయ దేశాలమధ్య సంబంధాలను వివిధ రంగాలలో మన సంబంధాలు మరింత అభివృద్ధి చెందడానికి మనం నిర్దిష్టమైన చర్యలను రూపొందించుకున్నాము.

భారత సోవియెట్ సహకారాన్ని గురించి మాటాడుతూ సోవియెట్ ప్రధాని ఈ సహకారం భారత ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల పరిష్కారానికి దోహదం చేయడం సోవియెట్ ప్రజలకు ఆనందాన్నిస్తున్నది. జవాహర్ భూభాగం సహజ సంపద విషయంలోను, అంతర్జాతీయ రంగంలో నిర్వహిస్తున్న పాత్ర దృష్ట్యాను ఇండియా గొప్పదేశం అని ఆయన అన్నారు. భారత ప్రజల ఉత్పాదక శక్తి అపారమైనది వారు సృజనాత్మకులు, స్థైర్యంలేని వారు, నిర్దిష్ట లక్ష్యాలసాధనకు దృఢంగా కృషిచేయగల దక్షులు

భారత రష్యా వాణిజ్యం

1970 నాటికి భారత రష్యా వాణిజ్యాన్ని ఇప్పుడున్నదానికి ఇంచుమించు రెట్టింపు చేయడానికి తద్వారా ప్రపంచ శాంతికి ఇది తోడ్పడుతుందని ఆయన అన్నారు

కోసిగిన్ ఇంకా ఇలా అన్నారు. స్వల్ప వ్యవధికాలదే అయినా ఈ

ప్రధాని శాస్త్రి 12వ తేదీనాడు క్రెమ్లిన్‌లో సోవియెట్ ప్రధాని అలెక్సి కోసిగిన్ ప్రభృతులను కలుసుకొన్నప్పటి ఫొటో. చిత్రంలో సర్దార్ స్వరణ్ సింగ్ అశోక్ మెహతా కూడా ఉన్నారు.

పట్టాన్ని సాధనంగా వాడుకుని మోసం

అల్లాహ్బాద్, మే 15 (యు ఎన్ ఐ)

ఒక వ్యక్తి సినిమాలో పాగ భాగాగాడు, పోలీసులు పట్టుకొని జాలాన్ చేయగా తన పేరు షేఖాబా అని, తాను పంజాయతీ పభ్యుడనని చెప్పాడు. చిరుతామా ఇచ్చాడు. ఆ చిరుతామాకు సంబంధించిన సమస్య ను తీసుకొని సబ్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు విచారణకు హాజరై షేఖాన్ని ఒప్పుకొని ఐదురూపాయల జరిమానా చెల్లించాడు.

కాని అవ్యక్తి పేరు అదికాదు. అయన పంజాయతీ పభ్యుడు కాదు. తుపంఘటనజరిగిన రెండు రోజులకు ఆ పేరుగల పంజాయతీ పభ్యునికి ఈ కేసు విషయం తెలిసి ఆశ్చర్య చకితుడై ఎవరో తనను తుపిధంగా కేసులో ఇరికించాడని భావించాడు చేరుకోగా అల్లెప్సీ జిల్లా మేజిస్ట్రేట్ దర్యాప్తుకు ఉత్తర్వు చేశారు.

పంజాబ్ హైకోర్టులో బిమాయే రిట్ నిరాకరణ

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

పక్షపాతంగా జరగలేదన్న కారణంగా కోర్టు మెంటు పక్షా కార్యక్రమ వ్యవహారాలు చెల్లనేరవనరాదని పంజాబ్ హైకోర్టు పర్యాయ్యాట్ కొంచి నిన్న తీర్పు చెప్పింది

పార్లమెంటు సైకచేరియట్ కు సంబంధించిన పద్దులపై చర్చజరపడానికి స్పీకర్ అనుమతి నిరాకరించడాన్ని సవాలుచేస్తూ సంయుక్త సోషలిస్టుపార్టి పభ్యుడు శ్రీ మధుదండవతే దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను నిరాకరిస్తూ పర్యాయ్యాట్ కొంచి పైవిధంగా తీర్పు చెప్పింది

బియ్యంలో ఊక, నూకలు ఇతర చెత్త ఉండటాన్ని అనుమతించరాదు

నాణ్యం నిబంధనలను మార్చాలని కేంద్రానికి బలరామిరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్, మే 15

ప్రజలకు అందజేయడానికై సేకరించే ఆహార ధాన్యాలలో ప్రస్తుతం అనుమతిస్తున్న 2 శాతం "ఇతర వస్తువులను" ఇకముందు అనుమతించవద్దని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినదని, ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి చెప్పారు,

బియ్యంలో ప్రస్తుతం అనుమతిస్తున్న నూకలు 40 శాతం నుండి 10 లేక 15 శాతం వరకు తగ్గించాలనికూడా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినదని పత్రికా ప్రతినిధులకు మంత్రి చెప్పారు. అదే విధంగా బియ్యంలో ఒక శాతం కూడా తగ్గించాలని మాచించింది.

"ఇతర వస్తువులను" నూకలు, ఊక మొదలైనవాటిని కొంతశాతంవరకు అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతను ఆధారంగా చేసుకుని, వర్తకులు, మిల్లర్లు కాపాటంగా బియ్యంలో రాళ్ళు మొదలైన వస్తువులు కలుపుతున్నారని విమర్శలువచ్చిన విషయం పాఠకులకు విదితమే

టోకు మార్కెట్లలోను, చిల్లర

(మిగతా 2వ పేజీలో)

ఇక్షీ బంధువులు ఇద్దరి అరెస్టు

శ్రీనగర్, మే 14 (పి. టి. ఐ.)

మాజీ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ సోదరుల కుమారులైన బక్షీ అబ్దుల్ కయ్యూమ్ను బక్షీ మీర్ అహ్మద్ ను పోలీసులు నేటరాత్రి అరెస్టు చేసారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిషేధించిన 'న్యూ కాశ్మీర్ పోస్టు"అనే పత్రికకు బక్షీ అబ్దుల్ కయ్యూమ్ ప్రచురణకర్త ఇతడు హాజీ గులామ్ నబీ కుమారుడు.

మానా కనుమవద్ద చైనా సైనికులు భారత సరిహద్దు అతిక్రమణ

ఇండియా తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, మే 15 (పి. టి. ఐ)

ఈనెల 9వ తేదీన భారత - టిబెట్ సరిహద్దులో మానా కనుమవద్ద చైనా సైనికబృందం ఒకటి భారతీయ భూభాగంలో చాలాదూరం అక్రమంగా చొచ్చుకొని వచ్చినదని తెలుస్తున్నది.

సరిహద్దుకు ఇవతల భారత భూభాగంలో గస్తీ తిరుగుతున్న ఒక భారత గస్తీదళంపై దూరం నుండి మూడు పార్లు కాల్పులుజరిపి చైనా సైనికులు మానా కనుమగుండా వెనుకకు వెళ్ళిపోయినట్టు తెలుస్తున్నది.

చైనా సైనికులు బుద్ధి పూర్వకంగా భారత సరిహద్దును అతిక్రమించినందుకు నిరసన తెలియజేస్తూ భారత ప్రభుత్వం చైనా రాయబార కార్యాలయానికి నిరసన పత్రం అందజేసినది

ఇటువంటి చర్యలవల్ల భారత-చైనా సరిహద్దుపై ఉద్రిక్తత ఇనుమడించగలదని ఈనిరసనపత్రంలో తెలియజేశారు

చైనా అణ్వస్త్ర పరీక్ష దురదృష్టకర సంఘటన

నంబూద్రిపాద్ వ్యాఖ్య

తిరువనంతపురం, మే 15 (యు ఎన్.ఐ)

చైనా మరో అణ్వస్త్రపరీక్ష జరపడం దురదృష్టకరమని అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఇ.యం యస్ నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు.

చైనా అణ్వస్త్రపరీక్షపై వ్యాఖ్యానించమని కోరగా చైనా మొదటిసారి అణ్వస్త్రపరీక్ష జరిపినప్పుడు తాను ఏ అభిప్రాయం ప్రకటించాలో ఇప్పుడు కూడా అదే అభిప్రాయం కలిగిఉన్నానని ఆయన అన్నారు.

"మరొక దేశం క్రొత్తగా అణ్వస్త్ర పరీక్ష జరపడం దురదృష్టకరం అణ్వస్త్ర నిల్వలన్నిటిని ధ్వంసంచేసి అణ్వస్త్రపరీక్షలను, ఉత్పత్తిని ఆపుచేయడానికి ఒక పథకం రూపొందించడం శాంతికాముకులందరి కర్తవ్యం"అని చైనా మొదటిసారి అణ్వస్త్రపరీక్షజరిపినప్పుడు శ్రీ నంబూద్రిపాద్ వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్‌పై రష్యా ఒత్తిడి చేస్తున్నదన్న వార్తల ఖండన

రావల్పిండి, మే 15 (పి.పి)

కశ్మీరు సమస్య విషయంలో భారతి దేశంతో ఒప్పందం కుదుర్చుకోవాలని, రష్యా పాకిస్తాన్‌పై ఒత్తిడి తెస్తున్నదన్న వార్త యదార్థం కాదని పాకిస్తాన్ అధికారి నేడిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్‌పై రష్యా ఒత్తిడి చేస్తున్నదని పత్రికలు ప్రకటించిన వార్తలను ఖండిస్తూ రష్యా ఈ విషయంలో పాకిస్తాన్‌ను కనీసం సంప్రదించనైనా లేదని ఆయన చెప్పారు.

ఇండియాకు అరబ్ లీగ్ అభినందన

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ)

పాలస్తీనా విషయంలో అరబ్ జాతీయతాభావాలను సమర్థించినందుకు ఇండియాను అరబ్ లీగ్ ప్రధాన ప్రతినిధి క్లోవిస్ మక్సూద్ అభినందించారు.

పశ్చిమ జర్మనీ-ఇజ్రాయెల్ మధ్య దౌత్య సంబంధాలు నెలకొనడం లోపనియమని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా అరబ్‌ల పోరాటం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికా రాయబారి స్వదేశ పయనం

న్యూఢిల్లీ, మే 15 (యు.ఎన్.ఐ)

ఢిల్లీలోని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ఈనెల 25వ తేదీ వాడు వెలువు స్వదేశానికి వెడుతున్నారు.

శ్రీ శాస్త్రి, బ్రెజ్నేవ్ సమావేశానికి మాస్కో పత్రికల ప్రాధాన్యం

మాస్కో, మే 15 (పి టి ఐ)

భారత ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి సోవియట్ కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్‌తో జరిపిన సంభాషణలకు నేడు సోవియట్ పత్రికలు సముచిత ప్రాధాన్యం ఇచ్చి ప్రకటించాయి.

"స్నేహపూర్వకమైన సంభాషణలో పరస్పరావగాహనకైన విషయాలు చర్చించబడినవి"అనిప్రావ్దా పేర్కొంది

సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్టియా కూడా భారత ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి, బ్రెజ్నేవ్‌ల సమావేశాన్ని సంగ్రహంగా వివరించింది.

సోవియటు పత్రికలు భారతరాయబారి శ్రీ శాస్త్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో శ్రీ కోసిగిన్ పాల్గొని చేసిన ప్రసంగం వివరాలు ప్రకటించాయి.

శ్రీ శాస్త్రి మాస్కో విశ్వవిద్యాలయ సందర్శన "బ్రెండ్ షిప్ హౌస్", ఫ్రెండ్ షిప్ విశ్వవిద్యాలయాల సందర్శన ఘట్టాలను మాస్కో పత్రికలు ఉదాత్తంగా అభివర్ణించాయి.

సామ్రాజ్యవాదం వలస విధానాల నిర్మూలనకు సంయుక్త కృషి

ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

మాస్కో, మే 15 (పి.టి.ఐ)

విశ్వశాంతివల్ల, చిలిపోయిన్న ఈ ప్రపంచంలో శాంతి కర్తలకు భారత ప్రస్తావ దేశాలు కలిసి పనిచేయడం ఆలంబనగా ఉండగలవని, "వలస విధానాన్ని, సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడానికి ఉభయదేశాలు బిన్నరాజ్య సమితిలో కుదురుగా కలిసి పనిచేయగలవని భారత ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు అన్నారు

సోవియట్ పార్లమెంట్ భవనంలో ఏర్పాటైన మైత్రి మహాసభలో ప్రసంగిస్తూ శాస్త్రి వియత్నామ్‌లో అమెరికా జాతుల కురిపించడాన్ని వ్యతిరేకించారు. భారత భూభాగంపై కన్నువేసిన వారికి హెచ్చరిక చేశారు.

భారతదేశం తన విదేశాంతర్విధానాలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే కోరు కుంటున్నప్పటికీ బలప్రయోగం ద్వారా ఏదేశమైనా భారత భూభాగాన్ని కబళించడానికి యత్నిస్తే సహించబోదని దురాక్రమణకు పాల్పడ్డదేశం పరాకుతనికి చెందినదే నా ఎంత శక్తి కైనా వెరవనని శాస్త్రి ప్రకటించగా కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

శ్రీ శాస్త్రి ప్రసంగం మధ్య లో పశ్చులు అనేకపార్లు కరతాళ ధ్వనులు చేశారు. సోవియెట్ నాయకులు చూపిన ఆదరవునకు భారతదేశం కూడా అదే భావాన్ని ప్రకటిస్తున్నదని శాస్త్రి అన్నారు.

పార్లమెంట్ హాలును భారత సోవియట్ పతాకాలతో అలంకరించారు 'సోవియట్ పంథ్ ఫర్ భారత్' జనతా వోల్గా విత్ మైత్రి తథా సహయోగ్ పూల్హాఫ్లా రహే"అని బ్రాసిన పేపర్ ఒకచోట కట్టారు. సోవియెట్ యూనియన్ భారతప్రజల మధ్యమైత్రి సహకారం మూడుపువులు ఆరుతాయలుగా ఉండుగాక.

శ్రీ శాస్త్రి రాగానే క్రిక్కిరిసిన జనసమూహం ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు

తత్పశ్చాత్ ఉభయ దేశాల జాతీయగీతాలు మ్రోగించారు. వేదికపై శ్రీ శాస్త్రితో బ్రెజ్నేవ్, బ్రెజ్నేవ్, అలెక్సీ కోసిగిన్ అనాస్తాస్ మికోయాన్ సోవియెట్ ప్రెసీడియం పర్యవేక్షకులు కూర్చున్నారు. సర్దార్ స్వరణ్ సింగ్, భారత రాయబారి టి. ఎన్. కౌల్, పామింగ్ కమిషన్ ఉపకార్యదర్శులు శ్రీ అశోక్ మెహతా కూడా వేదికపై కూర్చున్నారు.

వియత్నామ్‌లో అమెరికా జాతులు చేయడాన్ని శ్రీ శాస్త్రి ఖండించినప్పుడు సభికులు మరీర్ధ కరతాళధ్వనులు చేశారు.

ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పెడచెవిని పెట్టినందుకు శాస్త్రి పై జాలి విమర్శించారు. అణ్యస్త్రాల వ్యాప్తి అత్యంత ప్రమాదకరమని దీనిని నివారించకపోతే ఇదివలో పెద్ద తప్పులాభం ఉండదని శాస్త్రి అన్నప్పుడు సభికులు కరతాళధ్వనులు చేశారు

తమ స్వాతంత్ర్యాన్ని, సరిహద్దులను రక్షించుకోవడం ఇండియా విధ్యుక్తధర్మమని శ్రీ శాస్త్రి అన్నప్పుడు సభికులు మరోసారి కరతాళధ్వనులు చేశారు.

శ్రీ శాస్త్రి ప్రసంగం పూర్తయిన తత్పశ్చాత్ సభికులంతా ఉత్సాహంతో లేచి నిలబడి కరతాళధ్వనులుచేశారు. కోసిగిన్, బ్రెజ్నేవ్, మికోయాన్ శాస్త్రితో గాఢంగా కరచాలనం చేశారు. తత్పశ్చాత్ సర్దార్ స్వరణ్ సింగ్, రాయబారి కౌల్ తోపాటు అందరూ ఒకరికొకరు కౌగిలించుకొని పట్టుకొని చేతులను పైకెత్తారు సభికులు మరీర్ధ కరతాళధ్వనులతో హర్షాన్ని ప్రకటించారు.

కేరళలో త్వరలో తిరిగి ఎన్నికలు జరపాలి

తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల సమావేశం అభ్యర్థన

తిరుచూర్ మే 15 (పిటిఐ)

కేరళలో సాధ్యమైనంత శీఘ్రంగా తిరిగి ఎన్నికలు జరపాలని తిరుగుబాటు కాంగ్రెసువాదుల మొదటి రాష్ట్ర సమావేశంలో కోరారు.

కేరళ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనను విధించినందుకు విమర్శిస్తూ నేడు ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానించారు.

వెనుకబడిన కులాలవారికి ఇస్తున్న అన్ని సౌకర్యాలు, వెనుకబడిన క్రైస్తవులకు, ముస్లింలకు కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మైసూర్ లో తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులు శ్రీ ఎస్. నెల్లయ్య, శ్రీ టి. సుబ్రహ్మణ్యం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

లోకారం ప్రాజెక్టుకు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన

మధిర, మే 15 (పి టి ఐ)

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్నటిరోజున లోకారం ప్రాజెక్టుకు కలూరువద్ద ఎల్లవముద్రం అనే చోట శంకుస్థాపన చేశారు.

ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి రీ లక్షలు యాభైవేలు వ్యయమౌతుంది సీటివల్ల 1,500 ఎకరాల భూమిసాగుబడిలోకి వస్తుంది

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి బహిరంగ సభలో ఉపన్యసించారు జిల్లా పరిషత్తు చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ సభకు హాజరైనారు.

బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యత

పాట్నా, మే 15 (పి టి ఐ)

బిహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యత సాధించింది. 318 స్థానాలకు జరిగిన ఎన్నికలలో 169 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుంది. ఇతర పక్షాలు 149 స్థానాలు గెలుచుకున్నాయి. ఇతరులు 10 స్థానాలు గెలుచుకున్నారు.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమానదాడుల తాత్కాలిక విరమణ

సైగాన్, మే 15 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడులను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసినది. ఉత్తర వియత్నామ్ శాంతి చర్చలకు ఉద్యుక్తత తెలియజేయడానికి వీలుకల్గించడానికై అమెరికా తాత్కాలికంగా విమానదాడులను నిలిపివేసి యుండవచ్చని యిక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రస్తుతానికి విమాన దాడులను ఆపివేసిన విషయం వాస్తవమేనని వాషింగ్టన్‌లో అధికార ప్రతినిధి ప్రకటించారు. ఇది యుద్ధవ్యూహానికి సంబంధించిన చర్య మాత్రమేనని సైనిక చర్యలలో ఒక ఎత్తుగడగా మాత్రమే దాడులను తాత్కాలికంగా విరమించడం జరిగిందని వాషింగ్టన్‌లో అధికార వర్గాలు తెలియజేశారు. రాజకీయ కారణాల దృష్ట్యా ఉత్తర వియత్నామ్‌కు కొంత వ్యవధి కల్పించాలనే దృష్టితో విమాన దాడులను తాత్కాలికంగానిలిపివేయాలని జాన్సన్ ఉత్తర్వు చేశారన్న వార్తపై వాషింగ్టన్‌లో వైట్ హౌస్ అధికారులు రక్షణశాఖ అధికారులు వ్యాఖ్యానించనిరాకరించారు

'విమాన దాడుల నిలుపుదల గురించి నేను ఏమీ చెప్పదలచుకోలేదు' అని సైగాన్‌లో అమెరికా ప్రతినిధి నేడు అన్నారు.

గతమూడురోజులుగా ఉత్తర వియత్నామ్‌పై 160 పార్లు దాడులు జరిపారు. వియత్నామ్‌పై అమెరికా విమానాలు దాడులు జరపలేదు.

వియత్నాంలో గెరిల్లాల దాడులు: 25 మంది ప్రభుత్వ సైనికులమృతి

సైగాన్, మే 15 (రాయిటర్)

సైగాన్‌కు ఈశాన్యంగా 50 మైళ్ళ దూరంలో ఒకచోట వియత్నాంలో గెరిల్లాలు వియత్నాం ప్రభుత్వానికి చెందిన సైనిక శకటాలపైన దాడిచేసి ఈ దళంలోగల 12 శకటాలను ధ్వంసం చేశారని 25 మంది ప్రభుత్వ సైనికులను హతమార్చారని తెలుస్తున్నది.

ఆ తత్పశ్చాత్ ప్రభుత్వ సైనిక దళాల సహాయార్థమై అక్కడికి వచ్చిన అదనపు సైనిక దళాలకు యుద్ధ విమానాలకు అక్కడ గెరిల్లాల ఆచూకీకూడా లభించలేదని తెలుస్తున్నది గాయపడిన ప్రభుత్వ సైనికులను అక్కడనుండి తరలించారు

అమెరికన్ యుద్ధ విమానాలు నేడు దక్షిణ వియత్నాంలో గెరిల్లా స్థావరాలపై 1,500 యుద్ధ టన్నుల బాంబులు వర్షించాయి. అక్కడ ఇరువైపుల నుండి ఎంత మంది మరణించారో తెలియలేదు.

జపాన్‌పై అణుధూళి ప్రసరించే ప్రమాదం

టోక్యో, మే 15 (పిటిఐ)

కమ్యూనిస్ట్ చైనా జరిపిన అణ్వస్త్ర పాటవపరీక్ష ఫలితంగా రేపుజపాన్‌పైని అణుధూళి ప్రసరించగలదని జపాన్ వాతావరణ పరిశీలక సంస్థ ప్రకటించింది.

చైనా ప్రాంతంనుండి భారీపరిమాణంలో మృత్యుధూళి ప్రసరించగలదని విజ్ఞాన శాస్త్రవేత్తలు ప్రకటించారు

వియత్నామ్ పరిస్థితి మరీ హీనంగా తయారైనదశలో చైనా యీ అణ్వస్త్ర పరీక్ష జరిపిందని జపాన్ విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది.

అణ్వస్త్ర పరీక్షపై హోచిమిన్ అభినందన

హనోయ్, మే 15 (ఎ. ఎఫ్. పి)

చైనా నిన్న అణ్వస్త్రపరీక్ష జరిపినందుకు ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు హోచిమిన్ నేడు చైనా అధ్యక్షుడు మావోసేటుంగ్‌ను అభినందించారు.

పంచాంగం

ఆదివారం, మే 16

శ్రీప్రజోత్పత్తి సంవత్సరం ఆంధ్రభూమి విశ్వావసు నామసంవత్సర వైశాఖ శుక్లపాడ్యమి సాయంత్రం గం॥ 6-34 నిం॥ వరకు. తదుపరి విదియ అమావాస్య రాత్రి గం॥ 1-14 నిం॥ వరకు. తదుపరి శ్రేష్ఠ పుణ్యం లేదు.

ఉదయము ప్రయాణములకు, క్షౌరానుష్ఠానమునకు, ఇండ్లు, భూములు కొనుగోలు చేయుటకు అనుకూలము.

మధ్యాహ్న పాయం సమయములు పౌరాణిక పఠనకు, సాహిత్య, కళా సంగీత సంబంధ విషయములకు ప్రయాణములకు శుభము.

వ్యాపారరంగం,-బంగారము, వెండి, పూలు, మాసె గింజలు ధరపెరుగును. పత్తి, జనపనార, పట్టులు, పేర్లు ధర మధ్యాహ్నపర్యంతము గా మంచిది.

ఆంధ్రభూమి

ఆదివారం, 16 మే 65

సోవియట్ ప్రధాని విస్పష్ట ప్రకటన

భారత ప్రధానికి మాస్కోలో మహోదాత్త పూర్వకమైన స్వాగతం లభిస్తుందనీ, లభిస్తున్నదనీ భారతీయులకందరికీ తెలుసు. జాతికంతటికీ అది సంతోషకరం. అంతకన్నా సంతోషకరమైనదీ మనకొక కొత్త ఉత్సాహాన్నిస్తున్నదీ సోవియట్ ప్రభుత్వం ఈ తరుణంలో మనకందిస్తున్న నైతిక సహకారం కచ్ సరిహద్దు పోరాటంపై సోవియట్ ప్రధాని మొన్న వెలిబుచ్చిన అభిప్రాయం మన వాదనకు బలాన్ని చేకూరుస్తున్నది. మిత్ర రాజ్యాలనబడే అమెరికా బ్రిటన్‌లు కపటనాటకమాడుతున్న యీ ఘట్టంలో రష్యా ప్రధాని మన తరపున మాటాడడం సామాన్యమైన సహాయం కాదు.

కచ్ సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడాలంటే, యథాపూర్వ స్థితిని నెలకొల్పడానికి పాకిస్తాన్ అంగీకరించాలని కొసిగిన్ స్పష్టంగా కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. అనగా "డిప్లమాటిక్" రంగంలో మనలను బహిరంగంగా సమర్థించడానికి ఎంతవరకూ వీలుంటుందో అంతవరకూ సమర్థించారు. ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలకది అవ్యాప్త దేశంగా మందలింపు. పాకిస్తాన్‌కు హెచ్చరిక.

కేవలం ఆంగ్లో-అమెరికన్ రాజ్యాల వైఖరిని వ్యతిరేకించడంతోనే సోవియట్ ప్రధాని అలా ప్రకటించారను కోవడం పొరపాటు. ఒక్క విషయాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే యీ అంశం బోధపడుతుంది. కాశ్మీర్ విషయంలో మొదటి నుండీ మన అనుకూలమే సమర్థించి భద్రతామండలిలో మనకు సహాయం చేస్తూ వస్తున్నది సోవియట్ ప్రభుత్వం ఒక్కటే; బ్రిటన్ అమెరికాలు ఎన్నో కుతంత్రాలు ప్రయత్నించి చూశాయి. వాటన్నిటినీ భద్రతామండలిలో ప్రతిసారీ రష్యా "వీటో" చేసి మన సహాయానికి వచ్చింది ఒక స్థిరమైన నిర్ణయానికి కట్టుబడి ఉంది గాని సమయానుకూలంగా ప్లేటు మార్చలేదు.

పాకిస్తాన్ విషయంలో రష్యాకు ఎట్టి భ్రాంతులూ లేవు. చైనా - పాకిస్తాన్‌లు ఒకటయాయి కాశ్మీరు సమస్యనిస్తు కూటానికి పాకిస్తాన్ సహకరిస్తుందనే అంచనాకూడా సోవియట్ పాలకవర్గం వేసుకోవడం లేదు ఈ మధ్య అమెరికాలో అలాంటి ప్రచారం బయలు దేరింది. కమ్యూనిస్టు రాజ్యమైన చైనాతో పాకిస్తాన్‌కు అంతర్వర్తి ఉంది కనుక "అలీన విధానాన్ని" అనుసరిస్తున్న ఇండియాతో స్నేహం రష్యాకింక అవసరం లేదని, క్రమక్రమంగా ఇండియాను దూరంగా ఉంచుతుందనీ అమెరికన్ రాజకీయ వర్గాలు అంచనాలు వేసుకుంటున్నాయి. ఇదొక వికృతమైన తర్కం.

అలా అంచనా వేసేవాళ్లే మళ్లీ మరొక అంచనా వేస్తారు. ప్రస్తుతం చైనాకూ రష్యాకూ మధ్య పొరపొచ్చాలు ఏర్పాయికనుక చైనాకు శత్రుదేశమైన ఇండియాతో రష్యా సఖ్యాన్ని ఎక్కువ చేసుకొంటున్నదని ఆ మేధావుల వ్యాఖ్యానం.

అంతేగాని సత్యాన్ని చూడనొల్లరు. రష్యాకు కొన్ని స్థిరమైన విధానాలున్నాయి. ఎప్పటికప్పుడు పచ్చి అవకాశవాదాన్ని అనుసరిస్తున్న పాకిస్తాన్‌ను విశ్వసించడం ప్రమాదకరమైనదని రష్యాకు అవగతమైంది. మనం అనుసరిస్తున్న అలీన విధానాన్ని భగ్నం చేయడానికి చైనా పాకిస్తాన్‌లు కుట్ర పన్నుతున్నాయని తెలుసు. ఆసియాలో కీలకస్థానంలో ఉన్న భారత దేశం, సోషలిజాన్ని ధ్యేయంగా పెట్టుకుని వలస విధానాన్ని వ్యతిరేకిస్తున్న దేశం. బలహీనపడితే ఆసియాలో సంక్షోభం తప్పదు. ఆ సంగతి అర్థం చేసుకున్న రష్యా, మన పాలకవర్గంలోని ప్రగతిశక్తులను బలపరచడానికి నిర్ణయించుకుంది.

ఇండియా-రష్యాస్నేహాన్ని చీలదీసి రష్యాకు మరికొంతకాలం వేరుపరచి వెళ్లడానికి పాకిస్తాన్ నియంత అయూబ్ ఖాన్ అమధ్య చేసిన ప్రయత్నం విఫలమైంది. పాకిస్తాన్‌లో అమెరికన్ మిలిటరీ స్థావరాలున్నాయి. రష్యాకు పక్కలో బల్లెంలా వాటిని వినియోగించడం అమెరికా ఉద్దేశం. స్థావరాలిచ్చిన పాకిస్తాన్‌ను విశ్వసించగల్గిన సోవియట్ పాలకులకు అసాధ్యం.

ప్రధాని శాస్త్రి పర్యటన పత్రికలిలాలనిస్తున్నది. కచ్ విషయంలో నిజానిజాలను నచ్చచెప్పడంలో అయన కృతకృత్యులైనట్లు కనిపిస్తుంది. ఇంత మాత్రాన ఆంగ్లో-అమెరికన్ పాలకవర్గాలకు కనువిప్పు కలగబోదనేది నిజమే. పాకిస్తాన్ పక్షం వహించి మనలను యిరుకులో పెట్టడానికి వాళ్లు చేసే ప్రయత్నాలు చేస్తూనే ఉంటారనేదికూడా నిజమే. ఐతే మనం విరక్తమైన ఒత్తిడులకు లొంగబోమనేది గట్టిగా స్పష్టం చేయడానికి కొసిగిన్ ప్రకటన కొంత బలాన్నిస్తుంది. మనం ఒంటరిగా లేమనేది ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు తెలుసుకోగల్గుతాయి. పాకిస్తాన్ మనకు ప్రథమ శత్రువుగా తయారైందని. బ్రిటన్ అమెరికాలు ఈ తరుణంలో తమ నైతిక కర్తవ్యాన్ని విస్మరించాయి అందువల్ల రష్యా యిస్తున్న నైతిక సహకారం యొక్క విలువ ద్విగుణీకృతమవుతున్నది.

ప్రధాని శాస్త్రికి రాయబారి కౌల్ విందు

మాస్కో, మే 14 (రాయిటర్)

సోవియట్ యూనియన్‌లోని భారత రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ నేడు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి విందు చేసినట్లు "టాస్" వార్తాసంస్థ ప్రకటించింది.

హైకమీషనరు, గవర్నరు పదవుల హోదాలు: ఒక సమీక్ష

(సింహళంలో భారత హైకమీషనరు పదవిని నిర్వహించడానికి గవర్నరీ హోదా ఉండాలని శ్రీ భీమసేన్ సచార్ పట్టుపట్టడం శ్రీ జవహర్ కు బాధకలిగించింది స్వీయాభిప్రాయాన్ని గవర్నరు పదవికంటే దౌత్యప్రతినిధి పదవి ఎంత మంచిదో ఈ వ్యాసంలో వివరించారు.)

సింహళంలో భారత హైకమీషనరు పదవిని స్వీకరించవలసిందిగా శ్రీ భీమసేన్ సచార్‌ను కోరినట్లూ, ఆయన అంగీకరించినట్లూ కొంతకాలం క్రిందట వార్తలు వచ్చింది. ఐతే ఆయన గవర్నరు పదవిలో ఉన్నందున, హైకమీషనరుగా ప్రత్యేకప్రతిపత్తి ఇవ్వాలనీ భారత విదేశాంగశాఖ అధికారులతో శాసించడం, శాస్త్రిప్రతిపత్తిలో మా, ప్రధాన మంత్రితోనూ నేరుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అధికారం ఉండాలన్న మాటపై అయన హైకమీషనరు పదవిని ఒక పదమం లో తిరస్కరించినట్టు అయన సేవా అనుభవం వినియోగించుకునే అవకాశం పోతుందన్న భయంతో మన ప్రభుత్వం అయనకోసం ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వడానికి అంగీకరించినట్లు, అటుపైన సచార్ సింహళంలో భారత హైకమీషనరుపదవిని స్వీకరించారని ప్రకటనవెడింది.

ఈ గాథ కొందరికి విపరీతం కల్పించి ఉంటుంది. మరికొందరికి విమర్శలకు గురై ఉంటుంది.

ఒక పదవిలోగాని, ఉద్యోగంలోగాని చేరడానికి అంగీకరించినప్పుడు ఆ పదవికి గల అధికార పరిమితులతో పరిపెట్టుకుని ఉన్న పొరపాట్లను అనుభవించడం న్యాయం. అంతకుముందు ఒక ప్రత్యేక పదవిని నిర్వహించామని అందువల్ల యీ పదవిలో కూడ ఒక ప్రత్యేక ప్రతిపత్తి కావాలనడం సబబుకాదు. అంతకు పూర్వంపుపదవిలో ఉన్నప్పుడు ఆపదవికి సంబంధించినకొరతలమధ్యలో పాలనుభవించిన చానిశంకలు కలవైనప్పటికీ ఇదే మన తొలి భారతీయ గవర్నరు జనరలూ, ఆఖరు గవర్నరు జనరలూ అయిన శ్రీమాన్ సి రాజగోపాలాచారి అటు తిత్వాత కేంద్ర మంత్రిగా మా, అతర్వాత మద్రాసు ముఖ్యమంత్రిగా మా పని చేశారు. గవర్నరు పదవులలో ఉన్న వారుకూడ కొందరు మంత్రులయారు. మరికొందరు రాష్ట్రమంత్రులయారు. వారిలో ఎవరూ కూడ, కొత్త పదవులను స్వీకరించడానికి అంగీకారం తెలిపినప్పుడు అంతకు పూర్వపు పదవులలో అనుభవించిన ప్రత్యేక హోదాలూ, హోదాలూ కావాలని కోరినట్టు వినలేదు. అటుపంటప్పుడు శ్రీ భీమసేన్ సచార్ మాత్రం యీ విధంగా ఎందుకు పట్టుపట్టవలసి వచ్చిందో అయన సహచరుడ్డి పాతమిత్రుడ్డీ అయిన నేనే అర్థం చేసుకోలేకుండా ఉన్నాను.

మాసిసి సంబంధపడిన తీరుమకల లోపడి అప్పుడు శ్రీ సచార్ యీ పరిస్థితి కల్పించాలని నా అభిప్రాయం. ఉదాహరణకు సింహళంలో భారత హైకమీషనరుగా అయన హోదా, అయనకు ముందు పదవులో ఉన్న రాయబారులు, హైకమీషనర్ల హోదాకంటే తక్కువగానే ఉంటుంది. శ్రీ సచార్ భారత యూనియన్‌లో రెండు రాష్ట్రాల గవర్నరు పదవిని నిర్వహించి ఉన్నంత మాత్రాన గౌరవ మర్యాదల విషయంలో ప్రథమస్థానం ఇవ్వాలని సింహళ ప్రభుత్వాన్ని కోరడానికి వీలేదు. విదేశాలలోని మన దౌత్య కార్యాలయాల అధికారుల సమావేశాన్ని న్యూఢిల్లీలో ఏర్పాటుచేస్తే, శ్రీ సచార్‌కు అక్కడా గవర్నరుకు ఉన్న స్థానం ఉండదు హైకమీషనర్ల పదవులలో ఉన్న వారిలో తరకంటే సీనియర్ల తర్వాత స్థానమే ఆయనకు లభిస్తుంది.

హైకమీషనరుగా అయనకుగవర్నరు ప్రతిపత్తి ఇవ్వబడిందంటే, దానికి సరియైన అర్థం మేమిటో తెలియడం లేదు ఢిల్లీలోగాని, కొలంబోలోగాని తమ స్థాయిలో ఉన్నఉద్యోగుల కంటే హెచ్చు హోదాలాభాలని కోరితే, తిరస్కరించడానికి ఉంటే ఒకవేళ ప్రభుత్వం దానికి సమ్మతించి ఉంటే అయన సహచరులు అగ్రహానికి తప్పకగురై ఉండేవారే

ఇట్టి స్వల్పవిషయాలకు కలత చెందకుండా దేశసేవాదృష్టితో తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం మంచిదని భావిదేశం గౌరవ పత్రాలు వాటంతటవి రావాలిగాని మనం కోరి తెచ్చుకోరాదు మన దేశంలో మనం కోరకుండానే గౌరవాదరణలు లభిస్తాయి. నిజంగా వాటని కోరేవారు వీటికి దూరమవుతూండడం మనకు అనుభవమే

ఈ విషయాలన్నీ అలా ఉంచి మన దేశంలో రాష్ట్రగవర్నరు పదవులైనప్రతిపత్తి ఏమిటో తెలుసుకుందాం. అస్సాం మద్రాసు, లోంబాయి. మహారాష్ట్ర గవర్నరు పదవులను నిర్వహించిన అనుభవం నాకు ఉంది. అందువల్ల గవర్నరు పదవి అంటే ఏమిటో నాకు తెలుసు.

బ్రిటిషు వారి హయాంలో అప్పుడు రాష్ట్రాలపై వాటినిలాభాలనులేకారు. వారి గవర్నర్లకు గవర్నరు జనరలు కంటే తక్కువ. మన ఎగ్జిక్యూటివు కౌన్సిల్ విస్పష్టకంటే ఎక్కువహోదా ఉండేది. అవర్థతి మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరాత కూడ సాగుతూ వచ్చి ఉన్నది. అందువల్లనే గవర్నర్లకు కేంద్ర మంత్రులకంటె హెచ్చుహోదాయిచ్చారు శ్రీ శ్రీ. శ్రీ జవహర్ లాల్ నెహ్రూ యిది సరైన పద్ధతికాదని భావించి గవర్నర్ హోదాను కేంద్ర మంత్రి హోదా కు తక్కువగానూ రాష్ట్ర మంత్రులకు ఎక్కువగానూ నిర్ణయించారు పటేలూ అరిగే గవర్నర్ల సమావేశంలో గవర్నర్లకు కనీసం కేంద్ర మంత్రులతో సమానమైన హోదా ఉండాలనీ, వారిలో సీనియారిటిని బట్టి శ్రేణి నిర్ణయించవద్దనీ నేను అనేకసార్లు వాదించాను. కాని నాకాదాదం నెగ్గలేదు. ఒకసారి గవర్నర్ల సమావేశం ముగిసిన తర్వాత నాకాదం పరిణమించనది. ఇద్దరు గవర్నరు నాతోఅన్నారు కాని సమావేశంలోమాత్రం పన్ను ఎవరూ బలపరచలేదు

1961లో జరిగిన గవర్నర్ల సమావేశం నేను పాల్గొన్న చివరిసమావేశం. ఆ సమావేశంలో యీ విషయం తీసి ప్రస్తావించగా శ్రీజవహర్ లాల్ నెహ్రూ ఆగ్రహంచెంది, ఆవేశంతో బల్లగుద్దుతూ కేంద్రమంత్రులదే భారత ప్రభుత్వమనీ, గవర్నర్ల హోదాలాంటి కూడదే పైహోదాలని అన్నారు.

శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ధోరణి నాకు కాస్త ఆశ్చర్యాన్ని కలిగించింది.

శ్రీ ప్రకాశ

గవర్నరుగిరి నాకు తగదు అనుకున్నాను అతర్వాత రెండువేలకే నా గవర్నరు. పదవిగడువు పూర్తి అవడానికి సమయం కాకపోతే నేను కాశీకి మాటేసి ఉండేవాణ్ణి. శ్రీ జవహర్ లాల్ పట్ల నాకు గల వ్యక్తిగత గౌరవం ఎక్కువగా ఉన్నందువలనే అయన ఏమిచెప్పినా నేను సరిపెట్టుకునేవాణ్ని. అయన హృదయం అతి మంచిది. ఎవరినీ చిన్నబుచ్చాలన్న భావం అయనకులేదు.

అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గవర్నర్ల సమావేశం సందర్భంలో విందుకు ఆహ్వానించినప్పుడు ముఖ్య అతిథులయిన గవర్నర్లను కేంద్ర మంత్రులవెనక కూర్చోపెట్టడం జరిగింది డాక్టర్ రాజేంద్రప్రసాద్ పట్ల నాకుగల అభిమానమైన భక్తిగౌరవాలవల్లగాని తేలిపోతే అనిందులో పాల్గొనజాలనని అందుకు మన్నించవలసిందిగా రాష్ట్రపతిని కోరిఉండేవాడ్ని. రాష్ట్రపతి అతిథులుగా అహ్వానించబడిన వారికోసమయం విషయంలో యీ విధంగా ఎన్నడూ జరగలేదు

డాక్టర్ రాజేంద్రప్రసాద్ పట్ల యావత్ భారతదేశపు ప్రజలు కాబట్టి ఇట్టివంటివి జరిగినందుకు విచారం వెలిబుచ్చి మనమందరం సహచరులమూ, మిత్రులమూ కాబట్టి ఇట్టివంటి విషయాలు ఎట్టిందుకోరదనీ హితవు చెప్పారు. పాతవారి శకం అంతరిస్తున్నది. దేశంలోని ముఖ్యపదవులలోకి పూర్వపరిచయంలేని కొత్తవారే రానున్నారు. పాతంత్ర్య పోరాటం కాటికపోయాక, త్యాగాలూ త్వరలోనే వ్యవహారంనుంచి తొలగిపోతాయి ఈపరిస్థితి అంశం తరువాత మరొక రూపంలో తలఎత్తవచ్చు. ఐతే ఆ విషయాన్ని గురించి కుప్పీపట్టు పట్టవలసింది ఇతరులేగాని నాకు నిమిత్తం ఉండదు

శ్రీ భీమసేన్ సచార్ సింహళంలో భారతహైకమీషనరు పదవీస్వీకరణ సందర్భంలో గవర్నర్ల ప్రతిపత్తిగురించి సంశయి చేసి ఉండవచ్చు. కాని గవర్నరుగా అయన గడించిన అనుభవం దృష్ట్యా గవర్నరుపదవి ప్రత్యేకతమగురించి అంత చెప్పుకోవలసిన విషయం ఏమీ లేదని అనుకున్నాను. కాని నాకాదం నెగ్గలేదు. బ్రిటిషు సిద్ధాంతాలకు వనిహితమయిన సిద్ధాంతాలతోకూడిన మనకాన్యాంగం రాష్ట్రపతికి, గవర్నర్లకూ బ్రిటిషులోని చక్రవర్తికిగల ప్రత్యేక తిని కల్పించింది. గవర్నరు పరిధివరకే, మంత్రిమండలి సలహాపై పనిచేయాలి అంటే ముఖ్యమంత్రి సలహాపైపడకూడదు. పాలక విషయాలలోనే గాక ఇంకా అనేకఇతర విషయాలలో కూడ గవర్నరు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాను పాటించాలి అందుకనే తరచుగా గవర్నరు. ముఖ్యముగా విశ్వవిద్యాలయాల విషయంలో ముఖ్య మంత్రితో సేదాలాపాలు కలిగి ఉండటం తప్పనిసరైంది

రాష్ట్ర గవర్నరు వ్యవహారాలన్నింగా ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఛాన్సెలర్లుగా ఉంటారు. రాజ్యాంగం రీత్యాగాక, విశ్వవిద్యాలయాలకు పాలకవర్గాలు ఏర్పాటుచేసిన చట్టాలలో సాధారణంగా ఈ విషయం పేర్కొనబడింది దేశంలోనలుమూలల తమ న్యాయశాస్త్ర ప్రవీణులు విశ్వవిద్యాలయంధా సంబంధాలుగా ఉన్నగవర్నరు ఆ పదవిలో ఇంకెవరో నా ఉంటే వివిధంగా వ్యవహరిస్తారో అవిధంగానే వ్యవహరించవలసి వుంటుంది అని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఐనప్పటికీ ముఖ్యమంత్రి, విద్యామంత్రి అయిన తమ అభిప్రాయాలను పెట్టుకోవాలికి వచ్చ ప్రయత్నిస్తూనే ఉంటారు ఇటువంటి అనుభవం శ్రీ సచార్‌కు కలిగిందో లేదో తెలియదు కాని నాకు చాలా అనుభవాలు గలిగాయి

నాకు కలిగిన మరొకతమైన అనుభవం గురించి చెబుతాను, 1960వ సంవత్సరపు 21వ చట్టంక్రింద సమోదు అయిన పల్కలసంఘాలు కాలాకు ప్రత్యేక సంఘాలలో అంతమందిని పట్టులుగా గవర్నరు నామినేటు చేయాలనవచ నిబంధనవుంది. ఐతే పట్టులుగా ఎవరిని నియమించాలి ఎవరిని నియమించకూడదు అన్న విషయంలో సలహా ఇచ్చే మంత్రులకేనని వారు వాదించారు. కాశ్మీరవలో మూ, ఇతరప్రాంతాల గవర్నర్లు ఇచ్చే విందులకు వచ్చే అతిథులను కూర్చోపెట్టడంలో పైతం పెత్తనం తమదేనన్నముఖ్యమంత్రులను కొందరిని చేను ఎరుగుదును,

ప్రభుత్వశాఖల కార్యదర్శులు మంత్రులను అనుసరించే పద్ధతిస్తారు.

(మిగతా 6వ పేజీలో)

సోవియట్ నాయకులకు ప్రధాని శాస్త్రి ఆహ్వానం

మాస్కో, మే 15 (పిటిఐ)

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నికితా క్రుశ్చెవ్‌ను, సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్‌ను భారతదేశంలో పర్యటించవలసినదిగా ఆహ్వానించారు.

సోవియట్ నాయకులు ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు. అయితే వారి పర్యటన తేదీలు తరువాతనిర్ణయిస్తారు.

ప్రధానిశాస్త్రి నిన్న క్రుశ్చెవ్‌తో చర్చలు జరిపినప్పుడు ఈఆహ్వానం అయనకు అందజేయగా క్రుశ్చెవ్ ఇలా అన్నారు: "భారత-సోవియట్ నాయకుల దౌత్యమర్యాదలను, లాంఛనాలను అంతగా పట్టించుకోరు. మీరుకోరినప్పుడు ఇక్కడకు రావచ్చు. ఉభయ దేశాలమధ్య ప్రయాణాలాం అనుకూలంటలు మాత్రమే నిజానికి మీరిక్కడకు వచ్చి ఒకప్పు టి పేచించి ఇష్టాగోష్ఠి చర్చలుజరిపి మళ్ళీ వెనుకకు వెళ్ళిపోవచ్చు."

సోవియట్ నాయకులతో ఏ ముఖ్య విషయంపై చర్చలు జరపాలనుకున్నా శ్రీ శాస్త్రి సోవియట్ యూనియన్‌కు రావచ్చునని క్రుశ్చెవ్ అన్నారు.

"మీరు ఇక్కడకు ఎప్పుడువాలాలనుకున్నా, రావడానికి వీలుగా మీకు శాశ్వత ఆహ్వానం అందచేస్తున్నాను. మాతో చరిచర్చలవలసిన ఏముఖ్య విషయం ఉన్నా మీరు ఇక్కడకు వెంటనే రావచ్చు" అని క్రుశ్చెవ్ శ్రీ శాస్త్రికి చెప్పారు.

శ్రీ క్రుశ్చెవ్ శాస్త్రి "డిప్లొమాట్" కాదని "డిప్లమసీ" తెలుగులో మాటగా సమస్యలను పరిశీలించడంలోనే తనకు నమ్మకము కలదని అన్నారు. స్నేహితులతో "డిప్లొమాటిక్" గా ఉండటం తనకు ఇష్టముండదని శ్రీశాస్త్రి అన్నారు.

శాస్త్రి ఆహ్వానానికి బ్రెజ్నేవ్ అంగీకారం

మాస్కో, మే 14 (రాయిటర్)

భారతదేశం సందర్శించవలసిందిగా ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అందజేసిన ఆహ్వానాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ ఆమోదించారు. ఐతే అయన పర్యటనకు ఇంకా తేదీ నిర్ణయం జరగలేదు.

మాస్కో స్నేహసంఘ సమావేశంలో ప్రధాని శాస్త్రి ప్రసంగం

మాస్కో, మే 15 (పి.టి.ఐ)

భారత రష్యాల మధ్య మైత్రి విస్తృతంగామారిన మాస్కో స్నేహసంఘం వారు ఏర్పాటుచేసినసమావేశానికి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విచ్చేసారై వారు.

విదేశాలతో సాంస్కృతిక సంబంధాల ఏర్పాటు సంఘాల యూనియన్ ప్రెసిడెంట్ నికోలాయ్ పోగోలా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రొదసి యాత్రికుడు వ్లాడిమిర్ కొమరోవ్, ఇతర సోవియట్ అధికారులూ ఈసమావేశానికి హాజరైనారు.

యుద్ధ నివారణ కార్యక్రమంలో భారత, రష్యాలు సమమైతకంగా కృషి చేసాయనీ అ కృషి కొనసాగుతుందనీ ఈ సందర్భంలో ప్రసంగించిన ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

"హాలీ బహదూర్ హిందూ-పాకిస్తాన్ హమారా" అని గీతాన్ని రషీద్ అలీ కోరస్ అనే గాయకుడు పాడారు.

బలరామిరెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

మార్కెట్‌లోను. విక్రయించే ఆహార పదార్థాలవిషయంలో వాణ్యతపై విధించిన కంట్రోలులు పాటించకపోవడం వలనే ఇలా జరిగిందని అన్నారు. ఇకపై ఆహార పదార్థాలకు బియ్యం రవాణా చేయడంలో ఎదురౌతున్న చిక్కులను గూర్చి ఉన్నత స్థాయిలో కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుండి పొరుగు రక్షిత రాష్ట్రాలకు బియ్యం రవాణా చేయడంలో ఎదురౌతున్న చిక్కులను గూర్చి ఉన్నత స్థాయిలో కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతామని అన్నారు.

శ్రీ బలరామిరెడ్డి సింహళంలో భారతహైకమీషనరు పదవీస్వీకరణ సందర్భంలో గవర్నర్ల ప్రతిపత్తిగురించి సంశయి చేసి ఉండవచ్చు. కాని గవర్నరుగా అయన గడించిన అనుభవం దృష్ట్యా గవర్నరుపదవి ప్రత్యేకతమగురించి అంత చెప్పుకోవలసిన విషయం ఏమీ లేదని అనుకున్నారు. కాని నాకాదం నెగ్గలేదు. బ్రిటిషు సిద్ధాంతాలకు వనిహితమయిన సిద్ధాంతాలతోకూడిన మనకాన్యాంగం రాష్ట్రపతికి, గవర్నర్లకూ బ్రిటిషులోని చక్రవర్తికిగల ప్రత్యేక తిని కల్పించింది. గవర్నరు పరిధివరకే, మంత్రిమండలి సలహాపై పనిచేయాలి అంటే ముఖ్యమంత్రి సలహాపైపడకూడదు. పాలక విషయాలలోనే గాక ఇంకా అనేకఇతర విషయాలలో కూడ గవర్నరు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాను పాటించాలి అందుకనే తరచుగా గవర్నరు. ముఖ్యముగా విశ్వవిద్యాలయాల విషయంలో ముఖ్య మంత్రితో సేదాలాపాలు కలిగి ఉండటం తప్పనిసరైంది

రాష్ట్ర గవర్నరు వ్యవహారాలన్నింగా ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఛాన్సెలర్లుగా ఉంటారు. రాజ్యాంగం రీత్యాగాక, విశ్వవిద్యాలయాలకు పాలకవర్గాలు ఏర్పాటుచేసిన చట్టాలలో సాధారణంగా ఈ విషయం పేర్కొనబడింది దేశంలోనలుమూలల తమ న్యాయశాస్త్ర ప్రవీణులు విశ్వవిద్యాలయంధా సంబంధాలుగా ఉన్నగవర్నరు ఆ పదవిలో ఇంకెవరో నా ఉంటే వివిధంగా వ్యవహరిస్తారో అవిధంగానే వ్యవహరించవలసి వుంటుంది అని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఐనప్పటికీ ముఖ్యమంత్రి, విద్యామంత్రి అయిన తమ అభిప్రాయాలను పెట్టుకోవాలికి వచ్చ ప్రయత్నిస్తూనే ఉంటారు ఇటువంటి అనుభవం శ్రీ సచార్‌కు కలిగిందో లేదో తెలియదు కాని నాకు చాలా అనుభవాలు గలిగాయి

నాకు కలిగిన మరొకతమైన అనుభవం గురించి చెబుతాను, 1960వ సంవత్సరపు 21వ చట్టంక్రింద సమోదు అయిన పల్కలసంఘాలు కాలాకు ప్రత్యేక సంఘాలలో అంతమందిని పట్టులుగా గవర్నరు నామినేటు చేయాలనవచ నిబంధనవుంది. ఐతే పట్టులుగా ఎవరిని నియమించాలి ఎవరిని నియమించకూడదు అన్న విషయంలో సలహా ఇచ్చే మంత్రులకేనని వారు వాదించారు. కాశ్మీరవలో మూ, ఇతరప్రాంతాల గవర్నర్లు ఇచ్చే విందులకు వచ్చే అతిథులను కూర్చోపెట్టడంలో పైతం పెత్తనం తమదేనన్నముఖ్యమంత్రులను కొందరిని చేను ఎరుగుదును,

ప్రభుత్వశాఖల కార్యదర్శులు మంత్రులను అనుసరించే పద్ధతిస్తారు.

(మిగతా 6వ పేజీలో)

తూప్పుపాకిస్తాన్ తుపాను బీభత్సంలో 5 వేలమంది మృతి

కరాచి, మే 15 (రాయిటర్)

గత మంగళవారంనాడు తూర్పు పాకిస్తాన్‌లో సంభవించిన తుపాను బీభత్సంలో మరణించినవారి సంఖ్య 5 వేలవరకు ఉండవచ్చునని కనీసం 50 శాతం మంది నిరాశ్రయులైనవారని ఇక్కడకు చేరిన అధికార వార్తల వల్ల తెలుస్తోంది.

కాజా అధికారసమాచారంప్రకారం మరణించినవారి సంఖ్య 9867. ఐతే మరణించినవారిసంఖ్య యింకా ఎక్కువగా ఉండవచ్చునని అపారనష్టానికి గురియైన ఇతర ప్రాంతాలనుండి కూడా ఇప్పుడే వార్తలు అందుతున్నాయని రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసింది.

తూర్పుపాకిస్తాన్‌లో సంభవించిన తుపానులో యిది మిక్కిలి తీవ్రమైనది. గంటకు వందమైళ్ళ వేగంతో గాలులు వీచాయి.

తిరిపాత్ ప్రాంతంలో సుమారు 600 మంది మరణించారు. తుపాను గాలులు వెంటనేవచ్చిన ఉప్పెనలో అనేక వందల మంది మరణించారు

రెడ్‌క్రాస్ సొసైటీ తీగ ఒక ప్రతినిధి తూర్పు పాకిస్తాన్‌కు పంపించింది.

ప్రభుత్వ సహాయక కార్యక్రమం కొనసాగుతున్నది.

ప్రజావాణి

ఈదీ బజారులో వీధి దీపాలు

అయ్యా!

నగరంలో ఈదీ బజారులోని కొన్ని వీధిదీపాలు గత రెండున్నరమాసాలుగా వెలగటంలేదు. దీనివల్ల రాత్రి సమయాలలో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నది ఈ విషయాని విద్యుచ్ఛక్తి శాఖాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. దీపాలు వెలగని స్థంభాల నంబర్లుకూడా ఈ దిగువ ఇస్తున్నాను.

276/19, 276/17, 276/16
276/13, 276/3, 276/15, 276/7
276/8 276/5

ఇకనైనా అధికారులు శ్రద్ధతీసుకుని వాటిని బాగుచేస్తారని ఆశిస్తున్నాను.

ఈదీబజార్, టి. లింగప్ప

* * *

మద్యపాన నిషేధము అవసరము

అయ్యా!

"ఆంధ్రభూమి" 5-5-65 నాడు జనవాణి శీర్షికలో శ్రీయుతులు ఎం. శ్రీనివాసరావు బి రంగయ్య మహబూబ్‌నగర్ జిల్లా మద్యనిషేధ సంఘం కార్యదర్శులు వ్రాసిన లేఖతో సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను.

నిజంగా ప్రతియేటా మద్యపానమునకే 800 కోట్ల రూపాయలు వ్యయమగుచున్నది అంతేకాదు అర్థాభివృద్ధికరముగా ఆర్థికముగా సైతికముగా చూచినచో మద్యపానము పానీయము మధ్యనిషేధమును కొన్ని రాష్ట్రములలో అమలు పరచకుండుట కొన్ని చోట్ల అమలు పరచుట సమర్థనీయము కాదు. ఈ విషయముపై గాంధీమినవ్ అధ్యక్షుడు శ్రీ అమృతరావు వెల్లాకు లేఖను పంపారు. కాని ప్రయోజనము శూన్యమైపోయింది.

మనదేశ మిప్పుడు క్లిష్ట పరిస్థితులలో నున్నది. ఇప్పుడు మనమెంతో జాగరుకులమై యుండుట అవసరం కాగి తందరాలాడుటకు సమయము కాదు. కావున ఇట్టి అత్యవసర పరిస్థితులలోనైనా మద్యపానము దేశప్రజలకు హానికరమని ప్రభుత్వము గుర్తించుట అవసరము.

ప్రజాబాహుళ్యులు ప్రభుత్వము మద్యనిషేధ చట్టమును మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా అమలులోకి తేవడానికి ప్రయత్నించాలని కోరుచున్నాను

సంగారెడ్డి పి. సులోచనచంద్రం

* * *

నిజామాబాద

ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

ఆదివారం 16-5-1965

హృదయావేదన

సాయంత్రం రెండు గంటలయింది. నిద్రమత్తులో, ఒళ్ళు తెలియక, ఒకే ప్రక్క పడుకొని .....

రాధా! రాధా! అని కలవరిస్తూ ఉన్నాడు కృష్ణ.

"ఇంతలో"

రాధా! ఎవరా రాధ? ఎవరిఅమ్మాయి? వాళ్ళకులం, గోత్రం, వంశం, సాంప్రదాయం, ఆస్తి-పాస్తి ఇవన్నీ ఆలోచించావా? అని కృష్ణని చీవాట్లు పెడుతూ వంటిఇంట్లోకి వెళ్ళిపోయింది, వాళ్ళమ్మ శాంతమ్మ.

అతనే తలనొప్పితో బాధపడుతున్న కృష్ణ, ఈబాధకి తట్టుకోలేక, కుర్చీలో నుండిలేచి, బయటకువెళ్ళి పోయాడు. అలా ఎన్నోకలలుగంటూ. దారితెలియకుండానే వెళ్ళుతున్నాడు:

పరధ్యానంలో వెడుతున్నా కృష్ణకి దారిలో అలిక కలిసింది.

ఆచింపిరిగడ్డం, మాసిపోయినబట్టలు. ఎప్పుడు కళకళలాడుతూ ఉండవలసిన

కథానిక

చిందరపోయిన ఆముఖారవింద....అతని పరిస్థితిచూచి లలిత గుర్తుపట్టలేక పోయింది. కాస్పేపు కాసేగా మాట్లాడే వరికి అతనికి కాస్తా తెలివివచ్చినట్టయింది.

ఉభయులు కలిసి అలావెళుతున్నారు. అప్పటికే సమయం చాలా మించిపోయింది, ఆకలిబాధకు తట్టుకోలేక,రోడ్డు ప్రక్కన ఒకచోట చతికిల బడ్డారు. దారిలో వెడుతున్న ఎవరో ఒకాతను వారియువరకుచూచి వీంబాబూ! ఎవరు మీరు? ఇంతరాత్రి మీరిక్కడ కూర్చోడం మీ ప్రాణానికే హాని. అసలే ఈచోటు మంచిదికాదు. ఎంతోమంది రౌడీలుతిరుగుతూంటారు అని చెప్పి, అతను వెళ్ళిపోయాడు.

అప్పటికి రాత్రి పన్నెండు గంటలయింది. ఎటుచూచినా, అంధకారమయం. జాలుగు ప్రక్కల నిశ్శబ్దం, ఒకప్రక్క నిర్జన ప్రదేశం. ఇదంతా చూస్తుంటే అలికి ఒంట్లోకాస్తా కంగారు పుట్టుకొస్తోంది. అతన్నిగట్టిగా కౌగలించుకొని వదలనంటూంది.

"కృష్ణా! నాకు చాలా భయంగా ఉంది. నన్ను విడిచివెళ్ళకు." అంటూంది.

ఒంటిమీద చేయి వేయగానే అతనికి ఎక్కడలేని సంతోషం. అంతలేని ఆశ హృదయాన్ని రగిల్చివేశాయి. యిక అతని సంతోషానికి అంతులేక పోయింది.

తీరా ఆలోచించే వరికి. ఇదంతా చూచి రాధ! యేమనుకుంటుందో, అని చాలా విచారించాడు.

అప్పటికి మూడు మాసాలయింది. రాధ అతనిని బొత్తిగా మరచిపోయింది. రాధ ప్రవర్తనవలే పూర్తిగా తారుమారు అయిపోయింది. మొట్టమొదట వారిరువురు ప్రాణానికికూడా వెనకాడక. ఎంతటి త్యాగానికైనా సిద్ధపడేవారు. ఒకరినొకరు అన్యోన్యంగా ప్రేమించుకున్నారు.

ఒకవాడు కృష్ణ, కాలేజికి వెళుతుండగా ప్రక్కనంగళాలో నుండి, పుస్తకాలు చేతబట్టుకొని హడావుడిగా వచ్చి అతన్ని ఢీ కొంది రాధ. ఆ దెబ్బతో అతను హఠాత్తుగా కాలుజారి క్రింద పడిపోయాడు ఆమె చేతిలోఉన్న పుస్తకాలు. చెల్లాచెదరయ్యాయి.

"సారీ!" క్షమించండి! అంటూ పుస్తకాలు పర్దుకుంటూ వెళ్ళిపోయింది.

పాపం. అతని ఒంటిమీదఉన్న టర్లిన్ షర్టు, ఉలన్ ప్యాంటు, దుమ్ముయి పోయాయి. ఉన్న ఒక్కఒక్క అలా అయి పందుకు చాలాకాపడ్డాడుకృష్ణ. తిరిగి చూసేసరికి రాధ వెళ్ళిపోయినది.

ఆరోజు సాయంకాలానికల్లా, కాలేజీ నుండి తిరిగివచ్చాడు కృష్ణ.

అణుక్షణం, అతని మనస్సులో రాధ ప్రతిబింబము కనిపిస్తూనే ఉంది.

రాధ చాలా అందమైన అమ్మాయి. ఆమె అందమైన ముఖం, కాటుకతో నిండిన ఆకర్షణల్లోని తీక్ష్ణ, జాలుజడ, జార్జెట్టు జాకెట్టు, లేత పెదవులమీది ఎరుపుదనం, అన్నిటికి మించిన ఆమె యౌవ్వనం ఒక్కొక్కప్పుడు అతని హృదయాన్ని కదలించి వేసాయి

"నిజంగా చెప్పాలంటే వాళ్ళ ఈడూ జోడూ సాక్షాత్తు అరాధ్యాక్షులతో పోల్చవచు"

కృష్ణ ఒక కళాపిపాసి చిన్నప్పటి నుండి అతను లలితకళలంటే చెవికోసుకుంటాడు. అందమైన వస్తువుచూడగానే అతనికి ఎన్నాళ్ళనుండో పోగొట్టుకున్న వస్తువు ఈరోజు లభించిందా కదా! అని గరిస్తాడు చిత్రకళ అతనిహృదయాన్ని దహించి వేస్తూంది. కళ్ళతో చూచిన ప్రతివస్తువు, చిత్రించి, వాటికి కొత్త దనాన్ని రూపొందించాలని ఉబలాటపడుతూంటాడు.

ఇంటికివచ్చి కుర్చీలో కూర్చొని, తీవ్రగా,

గంభీరంగా .....

తమ్ముడూ! పెన్సిల్, డ్రమ్ స్టాండు కలర్ బాక్స్ అన్నీ ఒక్కసారి ఇలాపటుకొచ్చేయ్.....

చూడూ! ఇవ్వాళ ప్రత్యేకమైన చిత్రపటాన్ని వేస్తాను. అని ప్రతిరోజు పాడిన పాటేపాడుతూంటాడు. చిత్రంమొదలు నుండి పూర్తిఅయ్యేవరికి. మధ్యలో రాధ జ్ఞాపకానికి రావడంలో చిత్రపటాన్ని చించి, చెత్తబుట్టలో పడవేసి మళ్ళీ సిగరెట్టు వెలిగించి. కుర్చీలో కూర్చుంటాడు ఇదీ వరస!

రాధ అతని హృదయాన్ని పసిగట్టేసింది. అతడు ఒక కళాకారుడు. చిత్రకారుడని తెలుసుకుంది. దగ్గరిస్నేహం ఏర్పరచుకుంది.

అప్పుడప్పుడు, కృష్ణ కామువదలి వెళ్ళిరాధతోకలిసివస్తూండేవాడు క్లాసుకి సంబంధించిన చిత్రాలు, బొమ్మల్ని, గీస్తుండేవాడు. "ఇద్దరి పెక్షన్సు వేరు".

రాధకి సబ్జెక్టులో పస్టుమార్కు లభించేది.

ఇలా కొన్నాళ్లు గడిచాయి. ఆ రోజు రాధ పుస్తకాలు పర్దుకుని, కాలేజికి వెళ్ళడానికి తయారయింది.

ఇంతలో!

"రాధా! ఉండమ్మా!ఇవ్వాళకాలేజీకి నేనుకూడా వస్తాను" అన్నాడు వాళ్ళ అన్నయ్య

"ఎందుకన్నయ్యా! నేను వెళతాలే! ఆనవరరంగా నీకెందుకు శ్రమ"అనివెళ్ళబోయింది.

"లేదుచెల్లీ! నీసరీతకు డబ్బుకట్టాలి ఇవ్వాళే ఆఖరుతేదీ" అన్నాడు సుందరం దీనంగా

రాధ. అలాగే నిలబడి నిశ్చాంతపోయింది.

"పదచెల్లీ!"అంటూ తల వెంట్రుకలు, పర్దుకుంటూ బయటకువచ్చాడు సుందరం

మామూలుగారాధ కాలేజీకెళ్లింది సుందరం కొట్టులోనిలుచున్నాడు డబ్బు

విరహ

కట్టేవరికి, క్యూ పూర్తయేవరికి పరిగ్గా మధ్యాహ్నం పన్నెండు గంటలయింది.

రెండు గంటలవేళ నిలుచునికి కాళ్ళంతా నొప్పెట్టాయి సుందరానికి అలా కాలేజి ఆవరణలోనికి నిశ్శబ్దంతిమకుండానని కూరో బోయాడు పడెన్‌గా అతనిదృష్టి రాధాకృష్ణులపై పడింది చెట్టుక్రింద వారు ఒకరినొకరు కౌగిలించుకొని ఇంకెన్నో ప్రేమకి సంబంధించిన మాటలు మాటాడుతూ ఉన్నారు. ప్రేమకలాపాలుసాగిస్తున్నారు

అదిచూచి, చీదుకు తొక్కుతూ, కోపంతో ముఖమంతా ఎర్రబడేసి, గ్రుడ్లు పైకితీసి వారులోనుండిరిగి లోపలికివచ్చి

"అమ్మా! చూసావా! మీ ముద్దుల కుమార్తె కాలేజీచదువు? ఆ పక్కయింటి కృష్ణుగాడితో ప్రేమకలాపాలు సాగిస్తోంది "ఇదేనా కాలేజీచదువు"అంటూ మేడమీదికి వెళ్ళిపోయాడు సుందరం

ఎలాగో పొద్దుగూకి గడచిపోయింది సాయంకాలానికల్లా రాధ యిలువేరే వరి వాళ్ళఅమ్మా నాన్న కోపం ఇంతాఅంతా అని చెప్పడానికి వీల్లేక పోయింది.

రాధ వాళ్ళనాన్నకూడ కూతురు మీద ఎన్నోఆశలు పెట్టుకొన్నాడు. యే లక్షాధికారికోయిచ్చి వివాహం చేయాలనుకున్నాడు

రాధ గొప్పింటి బిడ్డ. వారికి ఒక పెద్ద కుటుంబం, సంఘ విశ్వాసాలతో, తులతూగుచు ఎలాంటివస్తువుకైనా లోటు లేకుండా పోయిగా జీవనం సాగించే వారు.

అలాంటియింట్లో రాధ విషయమై ప్రతిరోజుపేదోఒకగొడవ ప్రారంభమైంది

రాధతల్లి సుందరమ్మ భర్తతోగొడవ చేయనిరోజేలేదు. గొప్పింటిబిడ్డ పేదింటి వాడుపం ఎలాచేస్తుంది. వాళ్ళకి మనకి ఏమి సంబంధం, మన అంతస్తు ఎక్కడ వాళ్ళఅంతస్తు ఎక్కడ? అంతస్థులకి అద్దాలకి అభిమానాలకు తావు లేదా? మన అమ్మాయికితగ్గ వరున్ని వెతకడం, మీకు చేతకాదా? కన్నబిడ్డ, సుఖంకోరని తండ్రి తండ్రేనా? వాస్తవం పోయినా పరే! నేనమాత్రం ఈ సంబంధానికి ఒప్పుకోను. అంటూ కోపంతో వంటింట్లోకి వెళ్ళిపోయింది.

రాధను, ఓదార్చి వచ్చుజెప్పి, లేత హృదయాన్ని మళ్ళపెట్టాలని ఎంతో ప్రయత్నించాడు వాళ్ళ నాన్నగారు ఇకమీదట ఎప్పుడూయి లాంటపని చేయకు తల్లీ! అని అన్నాడు ఆప్యాయంగా.

తనవిశ్వాస్సే కృష్ణకు అర్పించిన రాధ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి, ఇక తీయుగానికక ఎన్నటికైనా వాళ్ళాడు కాకపోతాడా? అని సమయంకొరకు ఎదురుచూసింది. అలాగే కన్నీరుకారుస్తు కూర్చుంది.

ఇలా కొన్నాళ్ళు గడిచాయి. రాధ ఆవేదనకు అంతులేకపోయింది. రెండు మూడురోజులమంది వచ్చిమంచి నీళ్ళయినా ముట్టక, చాలా నీరసించిపోయింది.

ఈ సంగతితెలిసిన కృష్ణ చాలాబాధపడ్డాడు. అతనుకూడా హీనస్థితిలో ఉన్నాడు. అయినప్పటికి హృదయం గట్టిపరచి. ధైర్యం వహించి కనీసం రాధ బాగుపడుతుందేమోనని, రాగితం కలం తీసుకొని ఒక ప్రేమలేఖ వ్రాశాడు లేఖ చూడగానే రాధ చర్కళ్ళపైజారుతున్న కన్నీటి బిందువులను పెటకొంగుతోతుడుచుకొని గబగబా మేడమీదికి వెళ్ళి అలా బెడ్‌పై వాలింది. ఆమె వంతోపాటే అంతఅలసిపోయింది.

కృష్ణ అప్పుడప్పుడు కాలేజీలోకలిసి వస్తుండేవల్లా ఆమెకి ధైర్యం చెప్పేవాడు "దీనిఎలా జరిగాలో అలాజరుగుతుంది. రాధా! విధివిలాసాన్ని ఎవరుమార్చగలరు. నా పరిస్థితికూడా నీకు బాగా తెలుసు ధైర్యంగాఉండు. అంటూ నీళ్ళునిండిన కళ్ళను జేబులోనుండి రుమాలుతీసి తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు కృష్ణ.

* * *

ఒకవాడు రాత్రి పొద్దుగంటల సమయమున తప్పతాగి, పోలుగుతూ రోడ్డుపై పడిపోయాడు. కృష్ణ తండ్రి వెంకట్రామయ్య రారి పోయే దేవుడయ్యా. పాపం! ఎవరో పెద్దమనిషి తప్పతాగి ఉన్నాడని.....

ఎవరక్కడ యేయ్ రక్షా! ఇలారా! అన్నాడు వెంకట్రామయ్య బజాలపై చేయివేసి రిక్షాలో కూర్చుండబెట్టి అతను ఉండే చోటుకి చేర్చాడు రామయ్య.

వెంకట్రామయ్య ఇంటికిచేరి ఇట్టి వాళ్ళందరికి జాగ్రాటలంటూ, బిగ్గరగా అరుస్తూ ఉన్నాడు. ఇంట్లోనేకాక బయట గుమ్మంకగ్గిరకెళ్ళి. చుట్టుపట్ల వాళ్ళందరికి ఆడిపోమకు న్నాడు యెన్నడు యేమైన అంటే వాళ్ళమీదికి పోట్లాటకెళతాడు

అవును! యేం చేయగలడు.

మనిషిని మానవత్వాన్ని, వ్యక్తిత్వాన్ని, మత్తులో మైమరచి, అలాంటి జనులకి లేనప్పుడు అంతకి వాళ్ళ ఎక్కువేమి చేయగలడు. అతనికి ఉండే ఒక పెద్దలోపం ఇది.

వెంకట్రామయ్య నివాసం చుట్టుపట్ల వాళ్ళందరికి బాగా తెలుసు ఎవరు యేమి చేయలేక అందరు నిళ్ళబ్బంగా ఉండిపోయారు. ఇలా ప్రతి దినం జరుగుతూ ఉండేది. కృష్ణ వాళ్ళ కుటుంబం చాలా పేద కుటుంబం. అతని చదువు అప్పటికి ఇంకా పూర్తికాలేదు. చాలా హీనస్థితిలో ఉన్నాడు నిజమే! అదృష్టవంతులకి లభించేదు కుటుంబమే. కాని దురదృష్టవంతులకి మిగిలేది తిరస్కారాధి! ఇదంతా కార్యమని అణుక్షణం బాధ పడుతూంటాడు కృష్ణ.

వెంకట్రామయ్య, ఒక్కడి సంపాదన మీదనే కుటుంబజీవనం గడవాలి

ప్రతిరోజు ఇలాతప్పతాగి, డబ్బులంతా బాకాసం, చెస్తూండేవాడు. ఇక వారి కష్టాలు అభగవంతుడికే తెలియాలి. అప్పటికి ఇంకా అందరు చదువుతూనే ఉన్నారు. ఆడ పిల్లల ముచ్చటేమీ తీరలేదు. ముగురుకొడుకులు, ఇద్దరు కుమార్తెలు.

ఇలా జరుగుతూ ఉండగా కృష్ణ హృదయావేదన చెప్పవలసినదు పద్ధ చదువు చదివి పట్టభద్రుడైకుటుంబాన్ని పైకి తేవాలని, అతను ఒకరాధ యాసు కొనాలని ఎన్నోకలలు గన్నాడు. కాని అవన్నీ కలలన్నీ గాలిలో, కలిసిపోయాయి

ప్రతిరోజు అతనుకూడ "ప్రేమ" అనే పిచ్చిలో మునిగి చదువుకు స్వస్తి చెప్పేశాడు. కాని.... పాపం! అతను కూడ యేంచేయగలడు. వాళ్ళింటి పరిస్థితి ఇలా వస్తువులపాలవుతూంటే చదువెలా సాగుతుంది

పరీక్షలు దగ్గర కొచ్చాయి. అప్పటికి కృష్ణ దృష్టి చదువువై నిమగ్నం కాలేదు. వాళ్ళమ్మ అతనిని బాగా మందలించి నాకా చీవాట్లు పెట్టింది ఇక చేయునది లేక ఆ రోజునుండి రాత్రింబవళ్ళు చదవడం మొదలెట్టాడు కాని యేంప్రయోజనం. ఏదో పరీక్షలు దగ్గరకొచ్చాయిగదా! అని చదివితే యేం ఫలితం ఫలితం శూన్యం

పరీక్షలు అయిపోయాయి కృష్ణ

(మిగతా ఏవ పేజీలో)

మానవ జాతి చరిత్రలో అసంఖ్యాక జన నష్టానికి కారణమైన రెండవ ప్రపంచయుద్ధం నాటి పలుకుతున్న దృశ్యాన్ని పై చిత్రం వివరిస్తున్నది. జాతి దురహంకార పూరితులైన నాజీ సైనికులు 1939వ సంవత్సరం సెప్టెంబర్ లో పోలెండ్ జర్మనీ సరిహద్దులలో కస్టమ్స్‌చౌకీని ఛేదిస్తున్న దృశ్యం

దురదృష్టవంతుడు

జీవన భీకర వహాలమధ్య మానవులంతా మార్గాన్వేషులు. ఎవ్వరి యిచ్ఛ ప్రకారం వారు తమ జీవన రహదారిని అత్యుత్తమ సుఖంకోసం మలచుకోవడం మామూలైంది సృష్ట్యాదినుంచి మానవుడు తాను చేస్తున్న ప్రయత్నాలలో అశేష ఆటంకాలను అధిగమించడం, అనుభవాల్ని పొందడం పరిపాటైంది. ప్రతి కృత్యంలో మానవజాతిశక్తి యొక్క ప్రాబల్యం వుందని సర్వసామాన్యంగా మానవుడు ఒప్పుకుంటూనే ఉన్నాడు. అయినా స్వంతశక్తి, బుద్ధిబల ఫలితాలే తన జీవనగమ్యాన్ని తీర్చిదిద్దుతున్నాయనే భావంకూడా ఉంది.

చిక్కుల దొంతర్లగా ముక్కలైపోయిన అతని బ్రతుకులోని గతాన్ని భగ్న హృదయంతో పదేపదే చూసుకోవడం మామూలైంది మాధవరావుకు. ఆ కబురు....తన హృదయాన్ని గాయం చేసిన కబురు....ఫలితం అనుభవిస్తున్నాను, అది అతని సంసారంలో మడిగుంచాల్సి తీస్తింది. పంచత్వరాలు తరిగినా పూడటం కల్ల. విధి శీతలవాయువులు నిర్దయగానే వీస్తున్నాయి. అతని మనోప్రపంచంలో భయంకర తుఫాను చెలరేగుతూనే వుంది.

భాగ్యనగరం .... గంభీరమైన నీలి వింగిలో పొలిపోయిన చంద్రుడు ఒక ప్రక్క వ్రేలాడుతున్నాడు. పేరొకవైపు అందరశాంత ధరించిన వజ్రంమీద విడి విడిగా మెరుస్తున్నాయి జలతారువువుల్లా నక్షత్రాలు. అవి నీలివర్ణపు తివాచీమీద జారిపోయిన రత్నాలమాదిరి ఉన్నాయి. మాధవరావు గత జీవితంలో అలానే అనేక మధురానుభూతులు, ఆశలు మెరిశాయి. కాని వర్తమానం శూన్యం.

కృష్ణమూర్తి ఎంబాసిడర్ కారు చక్రాల సవ్వడి, అది దూరమైపోతున్న కొద్దీ తగ్గుతూనే వుంది. మాధవరావు చెవుల్లో విమానాలాల్ని చేస్తూనేఉంది. చెదిరిపోయిన జీవిత సూత్రాలను సరిచేయయత్నిస్తూ, విఫలమవుతూ అతని ప్రతుకంతా మూలప్రపంచానికి కొంత విరాగంగానే గడిచిపోతున్నది. అతని జీవితంలో ఆశ, అనుభూతి ఆ పసిపండు మాత్రమే రైపండిన విధులు యాంత్రికాలు.

* * *

రెండున్నర సంవత్సరాల క్రిందట సంగతి. స్టేట్ బ్యాంకులో మూడువందల రూపాయల ఉద్యోగం అదుష్టవంతుడికి ఉండాల్సిన సంస్కారం హోదా విద్యధనం అన్నీవున్నాయి అందుకే బుచ్చయ్యగారు తన పెద్దమ్మాయి సుగుణకు వరాన్వేషణలో మాధవరావును నిశ్చయించుకున్నాడు. విజయవాడలో వివాహం వైభవోపేతంగా జరిగింది. కొద్దిరోజుల్లో చదువుకున్న సుగుణ అందంగల వనితగా అణుకువగల పత్నిగా మాధవరావు మనసను వెనవేసుకుంది. భారి జీవితం ఒక ప్రణయరాశిగా మారింది.

చల్లని వెన్నెల శాంతుల్లో, మధుర గానవల్లాల్లో కుసుమపొరభ సురభిళము లైన పిల్లగాయువుల్లో, భాగ్యనగర భారి శాశ్వత స్థలాల విహారాలలో ఆ నవ్య వధూవరులు ఒక వసంతాన్ని తుణగా గడిపేశారు ఏదో బడలిక, ఏదో ఆయాసం, ఏదోఅస్వస్థత మొదలైనాయి ఆ పసిదివయస్సు సుగుణకు .... క్రొత్త మెలక ఒకటి ఆమె గర్భంలో స్థానమేర్పరచుకుంది. నవమాసాలు వస్తు గెత్తాయి నిర్మల ప్రశాంత వాతావరణంలో,చక్కదనాలుప్రోగుబిడ్డ బంగారు బిడ్డడు విజయవాడలో శాంతిగారింట్లో పుట్టాడు.

